# అనుకరణయుగంలోకి అంజవేస్తున్న మన సినిమా పరిశ్రమ!



'ప్రపంచం'లో మూడవతరం నవదంపతులు

## ఎవరీ ప్రబుద్ధులు?

ఎవరో, సరిగ్గా తెలియదు. ఎంత ఆర్థికబల సత్వంతో చిత్ర నిర్మాణంలోకి దిగుతున్నారో తెలియదు. వీరు తీస్తున్న మొదటి చిత్రంయొక్క చారిత్రాత్మక ప్రేమగాథ "అనార్కలి." ఫిలింస్థాన్ వారి "అనార్కలి" హిందీ చిత్రం యిచ్చిన ఆవేశం అనుకుంటాను. నంద లాల్ జస్వంతలాల్ డైరెక్టు చేసిన యీ చిత్రంలో నాయికా నాయకులుగా బీనారాయ్, ప్రదీప్ కుమార్‌లు నటించారు. "అనార్కలి" గాథ నే "బాల్ దల్" నిర్మాతయిన కె. ఆసిఫ్ మధు బాల దిలీప్‌కుమార్‌లతో "మొగల్ - ఇ - ఆజమ్" పేరున 'గేవాకలర్' తీస్తున్నాడు. ఇక మన తెలుగు నిర్మాత ఎవరో సరిగ్గా తెలియదు. నాగేశ్వరరావును, సావిత్రిని సలీం అనార్కలీ లుగా ఎన్నుకోబోతున్నాడట. వేరదాను

వకే ఇతివృత్తం కాదు. ఒక్క దశ్యే కాదు. తగిన పాత్రధారులు కూడా కావాలి. అనార్కలి వృత్తాన్ని డైరెక్టు చెయ్యడానికి సరియైన కళాసంపత్తిగల దాన్ని డైరెక్టర్ దొరకాలి. మొగల్ సామ్రాజ్య వైభవాన్ని చిత్రించగల అట్టి డైరెక్టర్ వుండాలి. ముఖ్యంగా, 'అనార్కలి' పాత్రధారిణి లభ్యం కావాలి. ఇది చాలా కష్టసాధ్యమైన చిత్రం. ఈ ఇతివృత్తాన్ని తీసుకొని, చిత్రకథ చేసేటంతే, మరే ఇతర ఇతి వృత్తాన్నయినా తీసుకొని చిత్రం తియ్యడం మంచిదని - ఇది తలపెట్టిన ప్రబుద్ధుల్ని హెచ్చరిస్తున్నాను.

## చిత్రజగత్

★

'వండ్లర్'

'జంట'గా 'లక్షాధికారి' జంటగా చలామణీ అయిన ఈ ఇద్దర్ని లుక్ చేసుకుని, డిస్ట్రిబ్యూటర్సు నిపట్టడానికి వీరు ప్రయత్నం చేస్తున్నారు. ఎవరీ "వీరు"? అని మీరు ప్రశ్నిస్తే నేను సమాధానం కొంతకాలంవరకూ చెప్ప లేను.

తెలుగుసినిమా "ఉర్వి" నారాయణరావుని కృష్ణకుమారిని - సలీం అనార్కలీలుగా నిర్ణ యించుకొని తెలుగులో అనార్కలీ తీద్దామని ప్రయత్నం చేసిన సంగతి అందరికీ జ్ఞాపకం వుండే వుంటుందనుకుంటాను. గుడిపాడి వెంకటచలం 'ఉర్వి' అనార్కలికి డైలాగులు వ్రాశారు. చలంగారి కలంలో రూపొందిన సలీం ధీరోదాత్తుడయిన మహానాయకుడు. అనార్కలి అసమాన్యమయిన ఉజ్వల ప్రేమిక. ఆర్థిక కారణాలవల్ల దీని నిర్మాణం తాత్కాలికంగా ఆగి పోయింది. అనార్కలికోసం 'ఉర్వి' ఇంకా కలలుకంటూనే వున్నాడు.

అనార్కలి తక్కువ మొత్తంలో సాధ్య

తాజాకలం ***

## సూర్యకుమారి సంచలనం!

● తెలుగు హీరోలుకాని, నటీనటులుకాని, చిత్రంలోకాని, సెట్సుమీదకాని, తనను ఏ సన్నివేశంలోనూ తాకకూడదని ఆనాడు అభ్యంతరాలు చెప్తూవచ్చిన సూర్యకుమారి, ఈనాడు — హిందీచిత్రరంగంలో ప్రవేశించి అర్ధనగ్నంగా నాయకుల ఒళ్లోకూడా కూర్చుంటోందడం మద్రాస్ సినీవర్గాలలో మొత్తానికి సంచలనాన్ని కలిగించింది. ఈ సంచలనానికి మూలం—మొన్న 'ఫిలింఫేర్'లో ప్రక టించబడ్డ ఫోటోలే.

● ఈమధ్య 'ఫిలింఇండియా', 'ఫిలింఫేర్' మొదలైన ఉత్తరభారత పత్రికల్లో ప్రచు రించబడుతూన్న సూర్యకుమారి ఫోటోల్ని బట్టిమాస్తే — ఎర్రని పువ్వుల్ని తలలో ఈమె ఎక్కువగా ముడుస్తోన్నట్టు కనిపి స్తోంది. ఇదంతా ఓ విదేశవటి అనుకరణ ఫలితం అని నా స్నేహితురాలి వ్యాఖ్య!

● హిమాలయ శిఖరాధిరోహణాన్ని జయ ప్రదంగా నిర్వహించివచ్చిన 'టెన్‌సింగ్' పేరు—ప్రపంచమంతా మారుమోగిపోయిన సంగతి అందరికీ తెలుసు. ఆ 'టెన్‌సింగ్' చేత తన చిత్రంలో వేషం కట్టించడానికి, ఆర్. కె. ఫిలిమ్స్ అధినేత రాజకపూర్ తీవ్రంగా ప్రయత్నం సాగిస్తున్నాడు.

● బీనారాయ్, ప్రేమనాథ్‌ల అనురాగ దాంపత్య ఫలితంగా ఈమధ్యే వీరికి మగ బిడ్డ పుట్టాడు. శిశువు చూడ ముచ్చటగా ఉన్నాడట! మాతాశిశువులు ఆరోగ్యంగా ఉన్నారు. భవిష్యత్‌లో ఈశిశువు ఎంత ప్రతిభావంతుడవుతాడో కాలమే నిర్ణ యించాలి.

● 'పునర్మిలన్' 'దాగ్' చిత్రాలలోని త్రాగుడు సన్నివేశాలను మెచ్చుకొనే మనుషులు, ఆచిత్రాలను వహించి—దిలీప్ దావారి 'దేవదాస్' లోని త్రాగుడు సన్ని వేశాలను, సెన్సార్ బహిష్కరించాల నడం వింతగా వుంది!! పొరిగింటి పుల్ల కూర రుచి మనవాళ్లకి!

● సొసైటీ పిక్చర్స్ మేరా నామ్ లక్ష్మి పేరుతో తయారైన 'వేషం' చేసారని ఆంధ్రాసాహిత్యవేత్తలు. తమిళ చిత్ర నిర్మాణ వర్గాల్లో కూడా ఒక నిర్మాతాభి ప్రాయం వేగిరంగా వచ్చిందని చాలా మంది అంటున్నారు.

● కొరవ 8 వ పేజీలో

## మనకి కథలు లేవూ? మనకి రచయితలు లేరూ?

వినోదావారు 'దేవదాసు' తీశారు. ప్రకాష్ పిక్చర్సువారు 'దీక్ష' - 'కన్నతల్లి' తీశారు. అవర్ ఇండియావారు 'నా యిల్లు' తయారు చేశారు. ఇలానే మనచిత్రనిర్మాణం ఇతివృత్తాల్ని ఎరువుపుచ్చుకొని బ్రతుకుతోంది. మనకి మంచి మేధాసంపత్తిగల రచయితలు ఎందరో ఉన్నారు. ప్రసిద్ధ కథానికా రచయితలూ ఉన్నారు. ఉజ్వలమైన నవలలూ ఉన్నాయి. ఇన్ని ఉన్నా మన చిత్రనిర్మాతలకి పొరుగింటి మీదే ఉంటోంది కన్ను.

"పన్నే-ముస్నే" చిత్రాన్ని తెలుగులోకి తీసుకురావడానికి చిత్రపు నారాయణమూర్తి ఎంతో తాపత్రయ పడుతున్నాడు. అది నాల్గు రాష్ట్రాల సంపాదించిన ఇతివృత్తం అని వినగానే ఇతర చిత్రపువారు తమాయించుకోలేకపోయారు. చలనచిత్ర పితామహుడు హెచ్. యం. రెడ్డి చేసిందీ ఇంతేనాయిరి. "లాకాలీగోష్ట" అన్న చిత్రం బాగా డబ్బుచేసుకున్న "కామెడీ" అని వినగానే, దాని హక్కుల్ని కొని, తెలుగు లోకి నిర్మించడం ప్రారంభించారు. చిత్రం సగం షైటింగు అయిందని వినికిడి. డైరెక్టర్ బి. ఏ. సుబ్బారావు వరేళి. బి. ఏ. యస్. ఫిలిమ్స్ సంస్థ తరఫున "రాజు-పేద" కి ప్రయ త్నాలు సాగిస్తున్నారు. జెమినీ వాసన్ పెద్ద "స్టాటిస్టిక్"ని నెలతాలమీద పోషిస్తూవాడ

● కొరవ 9 వ పేజీలో



'ప్రపంచం'లో ప్రశంసనీయంగా నటించిన శ్రీమతి జి. వరలక్ష్మి

## ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నవేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17. అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబం ధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం, జ. రై.

★ ★ ★ ★ ★

కె. రామానుజరెడ్డి　　నెల్లూరు.

ప్ర: ఆంధ్ర రాజ్‌కపూర్, ఆంధ్రావర్జిన్‌తో రాత్రి ఒంటిగంటవరకూ విద్యార్థినీలను కలిగించుకొని ప్రణయకలాపాలను జర పడంమీద మీ అభిప్రాయం ఏమిటండీ?

జ: ఇలాటివిషయాలమీద అభిప్రాయాలు వ్రాసేటంతటి 'జోర్నలిస్ట్' 'జర్నలిస్టు' నేను కావని మీరుగ్రహిస్తే చాలాసంతోషిస్తాను.

* * *

ప్ర: సినిమాతారలకి తరచు 'అబార్షన్'లు అవుతూవుంటాయంట నిజమేనా?

జ: నీరసులైన స్త్రీలకి 'అబార్షన్'లు అవవచ్చు. నీతిబాహ్యులు, పిరికివాళ్లు, అసమర్థులు, వ్యాధిగ్రస్తులు, మొదలైన తరగతికి చెందిన వ్యక్తులు సినిమా వాళ్లయినా, సంసారులైనా 'అబార్షన్'కి ప్రయత్నించవచ్చు. అయినా ఈ గొడవ మీకెందుకు స్వామి!!!

వెంకటనారాయణ, కె.　　గుంటూరు

ప్ర: "ఒకతల్లిపిల్లలు" చిత్రంలో ఉన్నపాట.



'ప్రపంచం'లో మొదటితరం దంపతులు!

"కుమ్మరి జీవం, జోడీకి నారదు, అన్న య్య కొరకే కారం" అన్నపాట వ్రాసినదెవరు?

జ: కొడు ఆత్రేయది.

* * *

● కొరవ 8 పేజీలో

